నేడు మంత్రి కేటీఆర్ రోడ్ షో

కూకట్‌పల్లి నియోజకవర్గ కో‌ఆర్డినేటర్ సతీష్ అరోరా



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో కూకట్‌పల్లి నియోజకవర్గం అభ్యర్థి మాధవరం కృష్ణారావు సాధారణ ఎన్నికలు ప్రచారం కోసం నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి కో–ఆర్డినేటర్ సతీష్ అరోరా ఓ ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ గురువారం సాయంత్రం 4గంటలకు పర్వత్‌నగర్, వివేకానందనగర్ విగ్రహం నుంచి ఖుబా మసీద్ చౌరస్తా జేజే రోడ్డు దగ్గర మీటింగ్, 5 గంటలకు మూసాపేట చిత్తారమ్మ టెంపుల్ దగ్గర మీటింగ్, 5.30 గంటలకు 4ఫేజ్ రోడ్డు, టెంపుల్ బస్‌స్టాప్ దగ్గర మీటింగ్, 6.30 గంటలకు బాలానగర్ ఓవర్ బ్రిడ్జి నుంచి శోభన చౌరస్తా దగ్గర మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కూకట్‌పల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు



కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: మన నీళ్లు, నిధులు, నియామకాలు, బంగారు తెలంగాణ అంటూ తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి నేడు సొంత ఇంటి సభ్యులకే ముఖ్యమైన పదవులను ఇచ్చిన కేసీఆర్ కుటుంబ పాలనను తెలంగాణ రాష్ట్రం నుంచి తిరిమి కొట్టాలని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. బుధవారం బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ గెలుపుకు కూకట్‌పల్లి డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు... పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉత్తుత్తి మాటలు, ఉద్దర హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం తెలంగాణ ప్రజలకు వచ్చిందన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటేసి మరోసారి మోసపోవద్దు..

దశాబ్ది కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత శూన్యమేనని మాధవరం కాంతారావు ఆరోపించారు. బాలానగర్ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బాలానగర్ డివిజన్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, వర్షా కాలంలో ప్రధాన రోడ్లపై నీరు నిల్వ ఉండడం, రాకపోకలకు ఆటకం కలుగుతుందన్నారు. డ్రైనేజీ, శానిటరీ శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసి మరోసారి మోసపోవద్దన్నారు.

కార్పొరేటర్ల ప్రచారం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్, హెచ్‌యంటి హిల్స్‌లో బుధవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్‌యస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. బీఆర్‌యస్ పార్టీ విజయం తథ్యమన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందన్నారు.

వివేకానందనగర్ డివిజన్ పరిధిలో..

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రాజునగర్ కాలనీలో బుధవారం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానందనగర్‌లో మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి గాంధీకి విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీవాసులతో ఆత్మీయ సమావేశం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీవాసులతో బుధవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్లు నార్నే శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌లతో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.

‘ప్రజలు మార్పు కోరుకుంటున్నారు’

భాగ్యనగర్‌కాలనీ: నిజాంపేట్ రోడ్డులోని అపార్టుమెంట్స్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో హైదర్‌నగర్ డివిజన్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్‌తో కలిసి జగదీశ్వర్‌గౌడ్ కుమార్తె హారిక గౌడ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగదీశ్వర్‌గౌడ్‌కు మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. శేరిలింగంపల్లిలో జగదీశ్వర్‌గౌడ్ చరిత్రాత్మకమైన విజయాన్ని నమోదు చేయనున్నారని అన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి



వర్ధంతిలో పాల్గొన్న నరేంద్రాచార్యా తదితరులు

బాలానగర్: సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతిని బుధవారం బాలానగర్‌లో నిర్వహించారు. కాందూరి నరేంద్రాచార్య ఆధ్వర్యంలో బాలానగర్ బస్‌స్టాప్ వద్ద కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నరేంద్రాచార్య మాట్లాడుతూ... సినీరంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి సూపర్‌స్టార్ కృష్ణ అన్నారు. సమాజంలో చైతన్యం కోసం తన వంతు కృషి చేశానని అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



కూకట్‌పల్లి: ఇండో నేపాల్ మిక్స్‌డ్ నెట్ బాల్ చాంపియన్‌షిప్‌లో మూసాపేట డివిజన్‌కు చెందిన వేదవ్యాస్, బాలరాజు చాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నారు. బుధవారం వీరిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సత్కరించి అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు.



కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



జయ శంకర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కవిత, మక్కాల బలరాం తదితరులు



సమతానగర్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, నరేందర్‌గౌడ్



గౌరినగర్‌లో ప్రచారం సాగిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ నాయకులు

మాధవరం కృష్ణారావును గెలిపించాలి

జోరుగా బీఆర్ఎస్ కార్పొరేటర్ల ప్రచారం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కారు స్పీడ్ పెంచి నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రూపులుగా డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ కూకట్‌పల్లి అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. బుధవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో రాజరెడ్డికాలనీ, గౌరినగర్, సమతానగర్, సీనియర్ నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల బలరాం, కవిత అద్వర్యంలో అంజయ్యనగర్, జయశంకర్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేసి కరపత్రాలను అందించారు.

◆ కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఎన్నికల అనంతరం ఏర్పాడే తెలంగాణ ప్రభుత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, ఏనుగుల తిరుపతి, మన్నె ఉదయ్‌యాదవ్, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, వేణుగోపాల్‌రెడ్డి, బుర్రి యాదగిరి, కోతిమీర్ అశోక్, కనకరాజు యాదవ్, మక్కాల సత్యనారాయణ, బలరాజు, కృష్ణారెడ్డి, లలితా, సరోజదేవి, ఉదయరాణి, వాసుయాదవ్, జహంగీర్, కమల్ పాల్గొన్నారు.

మాధవరం కృష్ణారావుకు అఖండ విజయాన్ని చేకూర్చాలి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి గ్రామంలోని యాదవబస్తీ, కుమ్మరి బస్తీల్లో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఇంటింటి ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు కారు గుర్తుకు ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఆత్మీయ సమ్మేళనం...

కూకట్‌పల్లి: మూసాపేటలోని వివిధ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తా..



బాలానగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, సీసీ నగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ఈ కాలనీల్లో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. కర్ణాటకలో సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో సైతం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఉద్యోగాలు రాక, పెన్షన్లు రాక, రేషన్ లేక, డబుల్ బెడ్ రూమ్‌లు రాక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, మధుప్రసన్న కుమార్, మహిళా అధ్యక్షురాలు రేణుక, యూత్ అధ్యక్షులు భరత్, నరేష్, నవ్య, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

కూకట్‌పల్లి: మూసాపేటలోని దేవి గ్రాండ్ హోటల్‌లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బుధవారం మైనార్టీ సోదరుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ సత్యం శ్రీరంగం, గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ చైర్మన్ అర్షద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్‌కు మైనార్టీలు అండగా ఉండాలన్నారు.



మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

నేడు అష్టాదశ పడిపూజ మహోత్సవం

కూకట్‌పల్లి: వివేకానందనగర్‌లోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో 16వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీఅయ్యప్ప స్వామి 18 కలశముల అష్టాదశ పడిపూజ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మోహన్ బ్రదర్స్ అక్షర ఇంటర్నేషల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ పూజా కార్యక్రమాలు మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి నిర్వహించనున్నారు. గుడివాడ బ్రదర్స్ వారి భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని అరిశెనపల్లి మదన్‌మోహన్‌రావు గురుస్వామి, అరిశెనపల్లి జగన్ మోహన్‌రావు 18వ పడి, అంతయ్యగారి రామారావు, నాయినేని పవన్ రావు కన్నె స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 45 రోజుల పాటు మండల పూజా కార్యక్రమం సందర్భంగా ప్రతి రోజు పడిపూజ, భజన, అల్పాహారం ఉంటుందని పేర్కొన్నారు.

రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం



రాందేవ్‌రావ్‌ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఆస్పత్రి నిర్వాహకులు, వైద్యులు

ఆల్విన్‌కాలనీ: రాందేవ్‌రావ్ ఆస్పత్రి వైద్య రంగంలో మరో అడుగు ముందుకేసి రాందేవ్‌రావ్ ఆస్పత్రి, వికేఆర్ బ్లడ్ సెంటర్‌కలిసి సంయుక్తంగా వికేఈఆర్ బ్లడ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాయి. నూతనంగా ఏర్పాటు చేసిన వికేఆర్ బ్లడ్ సెంటర్‌ను ఆస్పత్రి చైర్మన్ జె. విక్రందేవ్ రావు ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో వీకేఆర్ బ్లడ్ సెంటర్ అధ్యక్షులు వెంకట్, రాందేవ్‌రావ్ ఆస్పత్రి ట్రస్టు సభ్యులు జే. మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంతి రెడ్డి, ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ కే. కమలాకర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ వీకేఆర్ బ్లడ్ సెంటర ఆస్పత్రిలోని నాల్గో అంతస్తులో సువిశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ బ్లడ్ సెంటర్‌లో ప్రజలకు అందుబాటు ధరల్లో రక్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. బ్లడ్ సెంటర్‌ను డాక్టర్ సుమన పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



మూసాపేట: కైత్లాపూర్ 33 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఈఏ శంకర్ తెలిపారు. కేపీహెచ్‌బీ 15వ ఫేజ్, కైత్లాపూర్ ప్రాంతాల్లో గురువారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

డిసెంబర్ 12 వరకు కార్తీక మాసోత్సవాలు

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో మంగళవారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు కృష్ణ సూరి తెలిపారు. ఈ నెల 20 మొదటి సోమవారం సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు, 22న దాసాంజనేయ స్వామికి లక్ష తమల పాకుల అర్చన, 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, లక్ష దీపారాధన మహోత్సవం, 27న రెండో సోమవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ఈ నెల 30న సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతి అభిషేకం, డిసెంబర్1న మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశ్వేశ్వర స్వామికి లక్ష బిళ్వార్చన, డిసెంబర్4న మూడో సోమవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, 11న మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, కాశీవిశాలాక్షి విశ్వేశ్వరస్వామి కల్యాణం, వన భోజనాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

ప్రజల అర్జీలను స్వీకరించనున్న ఎన్నికల పరిశీలకులు

ఫోన్ల ద్వారా నేరుగా ఫిర్యాదుల స్వీకరణకు సిద్ధం

సాక్షి, మేడ్చల్ జిల్లా: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయపరిశీలకులు, జిల్లా పోలీస్ అబ్జర్వర్లకు ఎన్నికల ప్రవర్తన, నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు, పార్టీల ప్రతినిధులు ఫోన్ నంబర్ల ద్వారా గానీ లేదా నేరుగా కలిసి ఫిర్యాదు చేసేందుకు జిల్లా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. పరిశీలకుల ఫోన్ నంబర్లు, అందుబాటులో ఉండే సమయాలు ఈ విధంగా ఉంది.

ఎన్నికల పరిశీలకులు నేరుగా కలిసే సమయం ఇదే..

- మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి ఎస్.కె.జైన్‌ను కీసరలోని మేడ్చల్ రిటరి్నంగ్ ఆఫీసులో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు సంబంధించి పూర్వా గార్గ్‌ను కలెక్టరేట్లోని మొదటి అంతస్తులో ఎఫ్‌- 26లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు..
- కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి సంబంధించి అమన్మిట్టల్‌ను ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్‌లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు..
- వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనాను కలెక్టరేట్లోని మొదటి అంతస్తులోని ఎఫ్–26లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- వ్యయ పరిశీలకులు బాలాసాహెబ్ బాపూరావును ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషన్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్‌లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహా యాదవ్ కలెక్టరేట్లోని ఎఫ్–26లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు.